


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :74 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శుక్రవారం 19 డిసెంబర్ 2025


## ఉపాధి హామీ చట్టం రద్దు..

### కొత్త బిల్లుకు లోక్‌సభ ఆమోదం

-మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త బిల్లు

-'వీబీ జీ రామ్ జీ' బిల్లుకు లోక్‌సభ ఆమోదం

-విపక్షాల తీవ్ర నిరసనల మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం



2

# డీఎంకే ఒక దుష్ట శక్తి:

### ఈరోడ్ భారీ బహిరంగ సభలో విజయ్ తీవ్ర వ్యాఖ్యలు

తమిళనాడు రాజకీయాల్లో వేడి రాజుకుంది. నటుడు, రాజకీయ నాయకుడు విజయ్.. అధికార డీఎంకే ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే ఒక దుష్ట శక్తి అని, తన తమిళగ వెట్రి కళగం (టీవీకే) స్వచ్ఛమైన శక్తి అని వ్యాఖ్యానించారు. ఈరోడ్ జిల్లాలో ఈరోజు నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. గత సెప్టెంబర్ 27న కరూర్ సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన తర్వాత, తమిళనాడులో విజయ్ నిర్వహించిన తొలి భారీ బహిరంగ సభ ఇదే."నేను మళ్లీ చెబుతున్నా.. డీఎంకే ఒక దుష్ట శక్తి, టీవీకే స్వచ్ఛమైన శక్తి.

-కరూర్ తొక్కిసలాట తర్వాత తమిళనాడులో విజయ్ తొలి సభ

-స్టాలిన్ సర్కారుపై, శాంతిభద్రతల అంశంపై తీవ్ర విమర్శలు

-భారీ భద్రత నడుమ ఈరోడ్‌లో విజయ్ బహిరంగ సభ



2

## చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోంది: జగన్

-కోటి సంతకాల ఉద్యమం చారిత్రక విజయం అన్న జగన్

-మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అతిపెద్ద స్కాం అని ఆరోపణ

-ప్రైవేటుకు కాలేజీలిచ్చి జీతాలు ఎలా ఇస్తారని ప్రభుత్వానికి ప్రశ్న

-కూటమి పాలనలో సంక్షేమ పథకాలు రద్దు చేశారని విమర్శ

చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కోటి సంతకాల ఉద్యమం' చారిత్రక విజయం సాధించిందని, ఇంత పెద్ద సంతకాల ఉద్యమం దేశ చరిత్రలోనే జరగలేదని అన్నారు. ముఖ్యంగా, మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టడం అతిపెద్ద స్కాం అని ఆయన ఆరోపించారు.

పార్టీ ముఖ్య నేతలతో ఈరోజు సమావేశమైన ఆయన మాట్లాడుతూ... "ప్రైవేటుకు కాలేజీలు ఇచ్చి, మళ్లీ రూ.120 కోట్ల ప్రజాధనాన్ని జీతాల కింద ఎలా ఇస్తారు? ఇంతకంటే పెద్ద స్కాం ఉంటుందా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉద్యమంలో భాగంగా కోటి 4 లక్షల 11 వేల 136 మంది సంతకాలు చేశారని, ఇది ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ఉద్యమాన్ని విజయవంతం చేసిన గ్రామస్థాయి కార్యకర్త నుంచి ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.



2

## కార్యకలాపాలు యథాతథం

### -: ఇండిగో సీఈఓ

-తిరిగి సాధారణ స్థితికి ఇండిగో కార్యకలాపాలు

-రోజుకు 2,200 విమాన సర్వీసులు నడుపుతున్నట్లు ప్రకటన

-గడ్డు కాలం ముగిసిందని తెలిపిన సీఈఓ పీటర్ ఎల్బర్స్

-పునర్నిర్మాణంపై దృష్టి సారిస్తామని వెల్లడి




2

'ఆపరేషన్ సిందూర్' మన సత్తా చాటింది...

# వేగంగా, కచ్చితత్వంతో దాడులు చేయగలం

### ఉగ్రశిబిరాల ధ్వంసంలో వాయుసేన వేగం, కచ్చితత్వం అద్భుతమని ప్రశంస

### పాక్ దాడుల యత్నం వేళ ప్రజలు ప్రశాంతంగా ఉన్నారన్న రాజ్ నాథ్

### ఆధునిక యుద్ధాల్లో వైమానిక శక్తిదే నిర్ణయాత్మక పాత్ర అని స్పష్టీకరణ

'ఆపరేషన్ సిందూర్' సమయంలో.. వేగంగా, అత్యంత ప్రభావవంతంగా స్వల్పకాలిక సైనిక చర్యలు చేపట్టగల సత్తాను భారత్ స్పష్టంగా నిరూపించుకుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. భారత వైమానిక దళం (%ఐూఖీ%) సాంకేతికంగా, కార్యాచరణ పరంగా అత్యంత పటిష్ఠమైన శక్తిగా అవతరించిందని ఆయన కొనియాడారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన ఎయిర్ ఫోర్స్ కమాండర్ల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంలో వాయుసేన చూపిన ధైర్యం, వేగం, కచ్చితత్వాన్ని రాజ్ నాథ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. దాడుల అనంతరం పాకిస్థాన్ బాధ్యతారాహిత్యంగా స్పందించిన తీరును కూడా ఐఏఎఫ్ సమర్థవంతంగా ఎదుర్కొందని తెలిపారు. పాక్ దాడులకు ప్రయత్నించినప్పుడు కూడా భారత ప్రజలు ప్రశాంతంగా తమ పనుల్లో నిమగ్నమవడం మన సైనిక సన్నద్ధతపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు.



2

## ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..

### అది ధనికుల భయమన్న సుప్రీంకోర్టు

-ప్యాకేజ్డ్ ఫుడ్‌పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం కొట్టివేత

-ఇది పట్టణ ధనికుల భయమంటూ సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్య

-దేశంలో చాలామందికి కనీసం నీళ్లే దొరకవన్న ప్రధాన న్యాయమూర్తి

-డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలు పాటించాలంటూ దాఖలైన పిటిషన్




2

ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు, తాగునీటిలో ఉండే క్యాన్సర్ కారక రసాయనాల పరిమితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ప్రమాణాలను అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ సందర్భంగా ఇది 'పట్టణ ధనికుల భయం' అంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## కూటమి ప్రభుత్వంలో కూడా పోలవరం పరిస్థితి మారలేదు

-సీఎం, మంత్రుల పర్యటనలతో పనుల్లో జాప్యం జరుగుతోందని వ్యాఖ్య

-విఫలమైన కంపెనీకే మళ్ళీ డయాఫ్రం వాల్ పనులు అప్పగించారని విమర్శ



2

# 'ఆపరేషన్ సిందూర్' మన సత్తా చాటింది...

# వేగంగా, కచ్చితత్వంతో దాడులు చేయగలం

రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్–హమాస్ వంటి ఇటీవలి అంతర్జాతీయ ఘర్షణలను ప్రస్తావిస్తూ, ఆధునిక యుద్ధాల్లో వాయుసేనదే నిర్ణయాత్మక పాత్ర అని రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. వేగం, కచ్చితత్వంతో ప్రత్యర్థికి స్పష్టమైన వ్యూహాత్మక సందేశం ఇవ్వడానికి వైమానిక శక్తి ఒక కీలక సాధనంగా మారిందని వివరించారు. 21వ శతాబ్దపు యుద్ధాలు సాంకేతికత, ఆలోచనలపై ఆధారపడి ఉంటాయని, సైబర్ వార్‌ఫేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మానవరహిత వ్యవస్థల ప్రాధాన్యం పెరుగుతోందని తెలిపారు. జాతీయ ఆస్తుల పరిరక్షణకు ప్రధాని మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' కీలకమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశీయంగా జెట్ ఇంజన్ల అభివృద్ధిని జాతీయ మిషన్‌గా ప్రకటించామని గుర్తుచేశారు. 'ఆపరేషన్ సిందూర్' త్రివిధ దళాల మధ్య సమన్వయానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని రాజ్ నాథ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, వాయుసేన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..

ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, ఫుడ్ ప్యాకేజింగ్ నుంచి వెలువడే యాంటిమోనీ, డీఈహెచ్‌పీ వంటి రసాయనాలపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (%ఖీూూA×%) నిర్దేశించిన నిబంధనలను పిటిషన్‌లో సవాలు చేశారు. వాటి స్థానంలో డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలను అనుసరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.
విచారణ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. దేశంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించారు. "దేశంలో చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీసం తాగడానికి నీళ్లే దొరకడం లేదు. గాంధీజీ భారతదేశానికి వచ్చినప్పుడు పేద ప్రాంతాల్లో పర్యటించారు. ముందు పిటిషనర్‌ను అలాంటి ప్రాంతాలకు వెళ్లమనండి, అప్పుడు అసలు భారతదేశం అంటే ఏంటో ఆయనకు తెలుస్తుంది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.
ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్దేశించిన ప్రమాణాలు చట్టవిరుద్ధమని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 18 ప్రకారం అంతర్జాతీయ నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ వాదించారు. యాంటిమోనీ, డీఈహెచ్‌పీ రసాయనాల వల్ల క్యాన్సర్ ముప్పుతో పాటు పురుషుల్లో పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కొత్త ప్రమాణాలను రూపొందించే వరకు డబ్ల్యూహెచ్‌ఓ నిబంధనలను పాటించాలని, ఈ రసాయనాల వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కూడా కోరారు. అయితే, ఈ వాదనలను తోసిపుచ్చిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది

# పల్స్ పోలియో విజయవంతం చేయాలి

## మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపువెంకటలక్ష్మి

తెనాలి జిల్లా ఇన్చార్జి అమృతలూరు మండలం అమత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారంనాడు 21-12-25తేదీఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి అన్నారు. పోలియో చుక్కలు వేయించండి పోలియో మహమ్మారిని తరిమివేయండి , పోలియో చుక్కలు వేయించండి - అంగవైకల్యాన్ని నిరోధించండి, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరంలో పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలి అనే నినాదములతో గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కొన్ని శ్రీనివాసరెడ్డి ఆరోగ్య పర్యవేక్షకులు పుట్టగుంట



శ్రీనివాసరావు, ఎంఎల్ హెచ్ పి లు, హెల్త్అసిస్టెంట్ మేకాశంకర ప్రసాద్ ,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బస్టాండు ప్రయాణంలో ఉన్నా కూడా చిన్నారులందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించాలని 22 23 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయించని వారిని గుర్తించి



పోలియో చుక్కలు వేస్తారన్నారు. గ్రామ ప్రజలు చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి తెలియజేశారు.

# విశాఖపట్నంలో ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే

# సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి

రేపల్లె... 18. 12 25సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదంచేయాలని శ్రామిక మహిళలులో రేపల్లె మెప్మా ఆర్పి,ఐకెపి వివోఏలో విస్తృత ప్రచారం....రేపల్లె ప్రచారంలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కే.ధనలక్ష్మిలి విశాఖపట్నంలో జనవరి 4వ తేదీ బహిరంగసభకు శ్రామికమహిళలు తరలిరావాలని పిలుపు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభలు ప్రచారంలో భాగంగా రేపల్లె సిఐటియు కార్యాలయంలో డ్వాక్రా మహిళలను ఆర్గనైజ్ చేస్తున్న మెప్మా ఆర్పి,ఐకెపి వివోఎలా సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ధనలక్ష్మి మాట్లాడుతూ సీఐటీయూ ఐకెపి వివోఏ యూనియన్ గా నిర్వహించిన దశల వారి పోరాటాలు ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కారమైనవని,ప్రభుత్వాలు అత్యంత తక్కువ వేతనాలకి, శ్రామిక మహిళలతో పని చేయించుకుంటూ ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్నాయి,ఆర్పీలు వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీసవేతనాలు అమలుచేయాలని,హెచ్ఆర్ పాలసీ అమలుచేయాలని పలు సమస్యలపై సిఐటియు అఖిలభారత మహాసభల్లో చర్చిస్తామని,జనవరి 4వ తేదీన జరిగే బహిరంగ సభకు మెప్మా ఆర్పీలు ఐకెపి వివోఏ లు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 2000 వేలు మంది ప్రతినిధులు,10 దేశాలు నుంచి కార్మికసంఘాలు నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు,జనవరి 4



లక్షలాది మందితో బహిరంగసభ జరుగుతుంది, కార్మికులు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు,స్కీమ్ వర్కర్లు,అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,ఈ సమావేశంలో సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్..మణిలాల్, రేపల్లె పట్టణ మెప్మా ఆర్పీలు,రేపల్లె మండలం ఐకెపి వివోఏలు పాల్గొన్నారు

# మహిళ సంఘాల భాగస్వామ్యం తో ప్రకృతి వ్యవసాయ

# అమలుకు ఏపిఎం రమేష్ అధ్యక్షతన సమావేశం.

కోడుమూరు డిసెంబర్ 18 సి.బెళగల్ మండల పరిధిలోని మండల మహిళ సమైక్య కార్యాలయంలో గురువారం వెలుగు ఎపియం రమేష్ అధ్యక్షతన మహిళ సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయ విస్తరణ అమలుకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపియం రమేష్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా కలిగే లాభాలను గురించి వివరించారు. అలాగే మహిళ సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పెరటి తోటల పెంపకం గురించి మరియు వాటి ఆవశ్యకతను గురించి చెప్పారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ వెంకటేష్ మాట్లాడుతూ కొత్తగా తీసుకున్న(నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్)గ్రామాల గురించి తెలియజేసి ఆ గ్రామాలలో చేయవలసిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు ఆకుకూరలు మహిళ సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు రవిసాగర్, శేఖర్, వెంకటేష్,పరుష,శ్రీను,గుండమయ్య,మధు,భాష , రాముడు,మరియు గ్రామైక్య సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు



# ఉపాధి హామీ చట్టం రద్దు..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్–గ్రామీణ్' (వీబీ జీ రామ్ జీ) పేరుతో రూపొందించిన ఈ బిల్లుపై గురువారం సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పలువురు ఎంపీలు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. కొందరు ప్రతిపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించి సభలో విసిరేశారు. విపక్షాల ఆందోళనలు, నినాదాల నడుమనే స్పీకర్ ఓటింగ్ నిర్వహించగా.. మూజువాణి ఓటుతో బిల్లు నెగ్గినట్లు ప్రకటించారు. ప్రతిపక్షాల నిరసనలతో సభలో తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడటంతో, స్పీకర్ లోక్‌సభను రేపటికి వాయిదా వేశారు. ఈ కొత్త చట్టం ద్వారా గ్రామీణ ఉపాధి వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# డీఎంకే ఒక దుష్ట శక్తి:

ఈ పోరాటం ఈ రెండింటి మధ్యే జరుగుతుంది" అని విజయ్ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. శాంతిభద్రతలు, నీట్ పరీక్ష మినహాయింపు వంటి అంశాలపై స్టాలిన్ సర్కారును లక్ష్యంగా చేసుకున్నారు. "డీఎంకేకు, సమస్యలకు ఫెవికాల్‌తో అంటించినంత సంబంధం ఉంది. వాటిని వేరు చేయలేం" అంటూ ఎద్దేవా చేశారు. సభ ముగిశాక ప్రజలందరూ సురక్షితంగా ఇళ్లకు వెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సభకు రాజకీయంగానూ ప్రాధాన్యత ఏర్పడింది. ఇటీవల అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురై టీవీకేలో చేరిన సీనియర్ నేత, ఎన్నికల వ్యూహకర్త కేఏ సెంగొట్టయ్యన్ సొంత ప్రాంతమైన విజయమంగళం సమీపంలో ఈ సభను నిర్వహించడం గమనార్హం. ద్రవిడ ఉద్యమాలకు బలమైన పట్టున్న పశ్చిమ తమిళనాడులో తన ఉనికిని చాటుకునేందుకు విజయ్ ఈ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కరూర్ విషాదం పునరావృతం కాకుండా ఈ సభకు పోలీసులు కనీవినీ ఎరుగని రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. సుమారు 35,000 మంది హాజరవుతారని అంచనా వేసి, 1300 మందికి పైగా పోలీసులను మోహరించారు. సభా ప్రాంగణాన్ని 72 బాక్సులుగా విభజించి, ఒక్కో బాక్సులో 500 మందికి మించి ఉండకుండా చర్యలు తీసుకున్నారు. గర్భిణులు, చిన్న పిల్లలతో వచ్చే వారికి అనుమతి నిరాకరించారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పోటీ చేయనుంది. ఎంజీఆర్, జయలలిత మాదిరిగా రాజకీయాల్లో విజయం సాధించాలని విజయ్ భావిస్తున్నప్పటికీ, దశాబ్దాలుగా పాతుకుపోయిన డీఎంకే, అన్నాడీఎంకేల ఆధిపత్యాన్ని అధిగమించడం ఆయనకు పెద్ద సవాలుగా మారనుంది

# చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోంది: జగన్

చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోందని స్వయంగా ఆయనే చెప్పుకున్నారని జగన్ వ్యాఖ్యానించారు. కూటమి పాలనలో రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తమ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను రద్దు చేశారని ఆరోపించారు. ప్రైవేటీకరణ అంటే దోపిడీ అని, విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని జగన్ స్పష్టం చేశారు. తాము ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి బతికించామని, కానీ నేడు అన్ని వ్యవస్థలు తిరోగమనంలో ఉన్నాయని అన్నారు. చంద్రబాబు తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కలెక్టర్లపైకి నెట్టేస్తున్నారని ఆరోపించారు.

# కార్యకలాపాలు యథాతథం

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయని, సంస్థ ఎదుర్కొన్న గడ్డు దశ ముగిసిందని సీఈఓ పీటర్ ఎల్బర్స్ గురువారం ప్రకటించారు. ప్రస్తుతం రోజుకు 2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించినట్లు ఆయన ఒక వీడియో సందేశంలో వెల్లడించారు. ఇటీవల విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయాల నుంచి సంస్థ పూర్తిగా కోలుకుందని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఇండిగో బృందాలు ఐక్యంగా నిలిచి, కార్యకలాపాలను తిరిగి గాడిలో పెట్టేందుకు ఎంతో కృషి చేశాయని పీటర్ ఎల్బర్స్ ప్రశంసించారు. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, కస్టమర్ సర్వీస్ విభాగంతో పాటు ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇంత తక్కువ సమయంలో సమస్యను అధిగమించడం తమ బృంద స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం తాము మూడు కీలక అంశాలపై దృష్టి సారించామని సీఈఓ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడటం, సమస్యకు గల మూల కారణాలను విశ్లేషించడం, వ్యవస్థలను పునర్నిర్మించి మరింత పటిష్ఠంగా మారడంపై పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై వస్తున్న వదంతులను నమ్మవద్దని, ఉద్యోగులందరూ తమ విధులను ప్రశాంతంగా నిర్వర్తించాలని కోరారు. సమస్యపై సమగ్ర విశ్లేషణ కోసం బోర్డు ఒక బయటి ఏవియేషన్ నిపుణుడిని నియమించిందని ఎల్బర్స్ వెల్లడించారు. ప్రపంచంలోని ఇతర పెద్ద విమానయాన సంస్థలు కూడా ఇలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాయని, వారి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని ఇండిగోను మరింత బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు తాను, ఇతర ఉన్నతాధికారులు దేశవ్యాప్తంగా పర్యటిస్తామని తెలిపారు

# కూటమి ప్రభుత్వంలో కూడా

# పోలవరం పరిస్థితి మారలేదు

రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడినా పోలవరం ప్రాజెక్టు పనులు నత్తనడకనే సాగుతున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు తరచూ ప్రాజెక్టును సందర్శించడం వల్ల పనులు వేగవంతం కాకపోగా, మరింత జాప్యం జరుగుతోందని ఆయన ఆరోపించారు. వారి పర్యటనల సమయంలో మొత్తం అధికార యంత్రాంగం అంతా వారి చుట్టూనే తిరగాల్సి వస్తోందని, ఇది పనులపై ప్రభావం చూపుతోందని అన్నారు.
ఈరోజు రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉండవల్లి మాట్లాడారు. పోలవరంలో గతంలో దెబ్బతిన్న డయాఫ్రం వాల్ స్థానంలో కొత్తది నిర్మిస్తున్నారని, అయితే గతంలో రూ. 440 కోట్లతో డయాఫ్రం వాల్ విఫలం కాగా, అదే బావర్ కంపెనీకి ఇప్పుడు రూ. 990 కోట్లతో పనులు ఎలా అప్పగించారని ప్రశ్నించారు. ఈ వైఫల్యంపై ప్రభుత్వం ఎందుకు విచారణ జరపడం లేదని నిలదీశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదం వల్లే డయాఫ్రం వాల్ దెబ్బతిందని గత సీఎం జగన్ స్పష్టం చేశారని గుర్తుచేశారు. పోలవరం డయాఫ్రం వాల్ వైఫల్యంపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ఉండవల్లి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సమాచార హక్కు చట్టం కింద నివేదికను అడిగితే 'కాపీరైట్' వర్తిస్తుందని చెప్పడం దారుణమన్నారు. డయాఫ్రం వాల్ కొట్టుకుపోవడం మానవ తప్పిదమా లేక భారీ వరదల వల్ల జరిగిందా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సందర్భంగా, గతంలో జరిగిన గోదావరి పుష్కరాల తొక్కిసలాటకు ముహూర్తం అనే మూఢనమ్మకమే కారణమని కమిషన్ తేల్చినా, అప్పట్లో బీజేపీతో పొత్తులో ఉండటం వల్ల టీడీపీ ప్రభుత్వం మౌనంగా ఉందని ఉండవల్లి విమర్శించారు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం అప్పన్న దర్శించుకున్న జనసేన సీనియర్ నేత గెడ్డం బుజ్జి

పాయకరావుపేట,(అక్షర విజేత):జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి జన్మదినం సందర్భంగా గురువారం ఆయన కుటుంబ సమేతంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారిని దర్శించి తరించారు.ఈసందర్భంగా జనసేన నేత బుజ్జి కుటుంబ సభ్యులతో కలిసి దివ్య క్షేత్రంలో కొలువైన శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారి నిజ స్వరూప దర్శనంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.ఆ తర్వాత ఆయన అత్యంత ప్రసిద్ధ కోర్కెలు తీర్చే కప్ప స్తంభం ఆలింగనం సేవా కార్యక్రమం అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.తాను నమ్ముకున్న జనసేన పార్టీ ప్రాభవం,కీర్తి ప్రతిష్టలను ఇనుమ డింప చేయడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి విశేష సేవలందిస్తున్న ఆదర్శ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న బుజ్జి సేవలను జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు ప్రశంసించారు.జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న ఆయనకు ఆ దేవుని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలన్న ఆకాంక్షను పార్టీ శ్రేణులు వ్యక్తం చేశారు.శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజల



సంక్షేమంతో పాటు మరింత వేగంగా జరగాలని ఆ స్వామివారిని కోరి ప్రార్థించినట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి తెలిపారు



# పరీక్షా ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు మంచి మెరిట్‌ను సాధించండి..

## -డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల..

వెలిగండ్ల, : జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌసియా బేగం అధ్యక్షతన విద్యార్థులకు విద్య -పరిజ్ఞానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల.కాశిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనటం జరిగినది. తదుపరి విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. త్వరలో జరగబోవు 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు ఉపాధ్యాయులకు, మరియుతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, తో పాటు ఎంఈఓ లు దాస్ ప్రసాద్, దేవిరెడ్డి. రామిరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు కేలం. ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరామయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు. 5జి ఫోన్ల పంపిణీ

కడియం

మండల కేంద్రమైన కడియం గ్రామంలో. అంగన్వాడీ టీచర్లకు. 5జి స్మార్ట్ ఫోన్లు ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అంగన్వాడి టీచర్లు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు ముఖ్యంగా పోషకాహార లోపం తగ్గించడాన్ని లక్ష్యంగా చేసుకొని. 5జి స్మార్ట్ ఫోన్లు అందజేస్తుందని పేర్కొన్నారు ఈ స్మార్ట్ పోన్ల ద్వారా అంగన్వాడి టీచర్లు. ఫీల్డ్ స్థాయిలో నివేదికలను వేగంగా పంపించగలరని కోసం ట్రాకర్ డిజిటల్ సమ్మర్ యాప్ ల సహాయంతో పిల్లల ఆరోగ్య సమాచారం పోషకాహారం స్థితిని సులభంగా నమోదు చేసి మరింత మెరుగుపడి ప్రజలకు అంతే సేవల. నాణ్యత. పెరుగుతుందనితెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసిగంటి సత్యవతి. అంగన్వాడి సూపర్వైజర్. శిరీష. తదితరులు పాల్గొన్నారు

# సన్సద్ ఖేలో క్రీడలలో చైతన్య నగర్ విద్యార్థుల విజయం




కడియం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో

కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సన్సద్ ఖేలో క్రీడలలో చైతన్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్ విభాగంలో మండల స్థాయి టీములకు ఎంపిక కాపడ్డారు. ఈ సందర్భంగా కడియం మండలం, మాధవరాయుడుపాలెం గ్రామ చైతన్య నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మధిర వెంకట కృష్ణ కామేశ్వరి మాట్లాడుతూ 16,17 వ తేదీలలో జరిగిన కబడ్డీ క్రీడలో యజ్జల వీర వెంకట విజయ వర్ధన్, కుమ్మరి వసంత వర్మ మరియు వాలీబాల్ విభాగంలో కోటికలపూడి విజయదుర్గ లక్ష్మీనారాయణ, బత్తిన వీరేంద్రలు ప్రతిభను చూపి ఆయా విభాగాలలో మండల స్థాయి టీం లకు ఎంపిక కాబడ్డారన్నారు. అలాగే వీరు డిసెంబర్ 19, 20వ తేదీలలో రాజమండ్రి లోని కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు కడియం మండలం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజేతలు గా తిరిగి రావాలని కోరుకుంటూ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ నాయుడు మరియు ప్రధానోపాధ్యాయిని మాధవ రాయుడు పాలెం సర్పంచ్ చంటి, ఇన్చార్జి హెడ్మాస్టర్ గండి స్వామి ప్రసాద్,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ , స్థానిక నాయకులు వారిని అభినందించారు



# సాతులూరు వద్ద రోడ్డు ప్రమాదం

## -లారీ ఢీకొని యువకుడు దుర్మరణం

సాతులూరు అక్షర విజేత

నాదెండ్ల మండలం సాతులూరు సమీపంలో గురువారం ఒక ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది.అనంతపురం-గుంటూరు జాతీయ రహదారిపై వేగంగా వెళ్తున్న లారీ ఒక బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.సాతులూరులోని 'శుభం' పెట్రోల్ బంకు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుడు ఎడ్లపాడు మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన బాలాజీ (31) గా స్థానికులు చెప్తున్నారు

# దాసరి రమాదేవి నేత్రదానం



కావలి,

కావలి పట్టణం,వెంగళరావు నగర్ కు చెందిన దాసరిరమాదేవి (72) గురువారం తెల్లవారుజామున మరణించారు.ఆమె కోరిక మేరకు కుమారుడు దాసరి కిషోర్, అల్లుడు నందకిషోర్ లు రెడ్ క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డికిసమాచారమిచ్చి, ఆమె నేత్రాలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు.ఆమె నేత్రాలను కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు.ఈ సందర్భంగా ఆమె కుమారుడు దాసరి కిషోర్ మాట్లాడుతూ, తమ తల్లి రమాదేవి సామాజిక, సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా, హార్దికంగా ప్రోత్సాహం ఇచ్చేదని, రక్త నేత్ర దానాలపై అవగాహన కలిగి ఉండేదని, ఆమె ప్రోత్సాహంతో పలుసార్లు రక్తదానం చేయడంతో పాటు, నెల్లూరులో శిబిరాలు కూడా నిర్వహించామని పేర్కొన్నారు. కావలిలో రెడ్ క్రాస్ ప్రారంభించబోయే ఐ బ్యాంకుకు తమ సహకారం అందిస్తామని అన్నారు.నేత్రదాత కుటుంబసభ్యులకు రెడ్ క్రాస్ బాధ్యులు అలహరి శ్రీనివాసరావు ( ఇంజనీర్ ), సామాజిక కార్యకర్త దిరశాల శివశంకర్ రెడ్డి అభినందనలు తెలిపారు.ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 155వ నేత్రదానమని కలికి శ్రీహరి రెడ్డి తెలిపారు.

# చిలకలూరిపేట శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు అకస్మిక మృతి పట్ల సంతాపం తెలియజేసిన జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ .





చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట పురపాలక సంఘంలో శానిటరీ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ రమణారావు ఆకస్మికంగా గుండె పోటుతో మృతి చెందారు, చిలకలూరిపేట పురపాలక సంఘంలో సుదీర్ఘకాలంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, ఎంతోమంది కార్మికులకు సహాయ సహకారాలు అందిస్తూ అందరిని ప్రేమగా పలకరించే మంచి వ్యక్తి, చిలకలూరిపేట పురపాలక సంఘం ఒక మంచి ఉద్యోగిని కోల్పోవడం చాలా బాధాకరమని అని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# శాంతకుమారి కి నివాళులు అర్పించిన శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు





నరసరావుపేట అక్షర విజేత

నరసరావుపేట టౌన్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొత్తమాసు మెహర్ తల్లి శాంతకుమారి అకాల మరణానికి చింతిస్తూ,శాంతకుమారి కి నివాళులు అర్పించిన శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు

# పట్టు రైతులచే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటానికి అభిషేకం.



రామకుప్పం.అక్షరవిజేత:-

మండల వెలుగు సమాఖ్య కార్యాలయంలో కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు ఆధ్వర్యంలో రామకుప్పం మండల పట్టు రైతులు పట్టుగూళ్లచే అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, పి ఎస్ మునిరత్నం, పి కే ఎం ఉడా చైర్మన్ సురేష్ బాబు మాట్లాడుతూ రాయలసీమలోనే అత్యధికంగా పట్టుగుళ్ళు పండించే కుప్పం నియోజకవర్గం లోని పట్టు రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో వైకాపా ప్రభుత్వం పట్టు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ఒక కోటి 74 లక్షల రూపాయలను విడుదల చేశారు. కుప్పం నియోజకవర్గాన్ని వ్యవసాయ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి కుప్పాన్ని వ్యవసాయానికి ప్రయోగశాలుగా మారుస్తున్నారని పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా వ్యవసాయ రంగానికి నీరు అందించి ప్రతి రైతు పండించే పంట సస్యశ్యామలం సంకల్పంతో రైతును ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా పంటలు పండించాలని ఇందుకోసం రైతులు ఆధునిక వ్యవసాయాన్ని అనుసరించి సేంద్రియ ఎరువుల వాడాలన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్ మండల తెలుగుదేశం పార్టీముఖ్య నేతలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా తాసిల్దార్ జన్మదిన వేడుకలు



తాడేపల్లిగూడెం ( అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మండల తాసిల్దార్ ఎం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలను గురువారం రెవెన్యూ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తాసిల్దార్ సునీల్ కుమార్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందిస్తున్న అధికారి సునీల్ కుమార్ అని ప్రశంసించారు. తాసిల్దారు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పట్టణ ఎస్సైలు బాదం శ్రీనివాస్, పెంటపాడు ఎస్ఐ స్వామి, రెవెన్యూ కార్యాలయం సూపర్ అండి కాళీ కృష్ణ, ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ డేవిడ్, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ అన్నపూర్ణ, తణుకు రెవెన్యూ కార్యాలయం ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ శివశంకర్, రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నాగార్జున, వీఆర్వోల సంఘం నాయకుడు నాగరాజు వీఆర్ఏలు, వీఆర్వోలు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, రచ్చ మీడియా సీఈఓ తమ్మిశెట్టి రంగా సురేష్ పలువురు ప్రముఖులు ఉన్నారు.



## బహుముఖ ప్రజ్ఞాశాలి రామ్మోహన్ నాయుడు

## -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రస్తుత రాజకీయాలలో అనుభవజ్ఞులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజకీయ దురంధరుడు కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కేంద్ర పౌర విమాన యాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ వార్డులో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచిపోయే స్థానం కలిగిన రాజకీయ నాయకులలో రామ్మోహన్ నాయుడు ఒకరని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర స్థాయిలో సేవలు మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆయన మొదటి స్థానంలో నిలుస్తారన్నారు.



## "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"

చిలకలూరిపేట అక్షర విజేత

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి 13,14 వ వార్డుల్లో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వార్డులో కావలసిన కల్వెట్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు. పుల్లారావు చేసిన అభివృద్ధిని వార్డు ప్రజలకు తెలియచేస్తు ప్రచారం చేయాలనీ,రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో విజయఢంకా మ్రోగించేలా ఇప్పటినుంచే కార్యక్రమాలు చేయాలనీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో,కో-క్లస్టర్ సయ్యద్ వహాబ్,13 వ వార్డు అధ్యక్షులు నాగురా,14వార్డ్ అధ్యక్ష కార్యదర్సులు ఆర్మీ బాజీ, బారి, 13 వ వార్డు ఇంచార్జి బషీరుణ్,8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా,పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, వేటపాలెం సుభాని,పసుపులేటి రమేష్,షాహినా,మేధావి బాజీ,దాసరి కార్పొరేషన్ మెంబెర్ బ్రహ్మం, కరీమున్,షబ్బీర్,సుభాని, మౌలాలి,పట్టణ కార్యదర్శి శిఖ నాగరాజు, అజహారుద్దీన్,పిల్లి లెనిన్,గోల్డ్ సుభాని, శ్రీకాంత్,మద్దిబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు



## ఆత్మీయ సన్మాన కార్యక్రమం...

## వడ్లాన అంకమ్మరావు ఆధ్వర్యంలో..

చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట పట్టణములోని స్థానిక లైబ్రరీ సమీపమున గల యెహోవా ఈరే బైబిల్ బుక్ షాప్ ప్రొప్రైటర్ జనపరెడ్డి రమేష్ , చిలకలూరిపేట పరిసర ప్రాంత పాస్టర్లు వాక్య సంబంధమైన విషయాలు చర్చించుకోవడానికి బైబిల్ బుక్ షాప్ లో అవకాశం కల్పిస్తున్న సందర్భంగా బైబిల్ బుక్ షాప్ యజమాని రమేష్ మరియు వారి సతీమణి ప్రమీల ను అంకమ్మరావు వారి మిత్రబృందం మరియు పాస్టర్లు వారిరువురిని దుశ్శాలువ పూలదండలతో సత్కరించి సన్మానించడం జరిగినది అదేవిధముగా వారిరువురికి అంకమ్మరావు చేతుల మీదుగా వస్త్రములు బహుకరించారు. తదనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం బైబిల్ బుక్ షాప్ యజమాని రమేష్ మాట్లాడుతూ.. పాస్టర్లు స్నేహితులు ఆత్మీయుల మధ్య ఈ సన్మాన కార్యక్రమం జరగడం చాలా సంతోషం ఆనందదాయకమని తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ తమ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వడ్లాన అంకమ్మరావు , వాసిమళ్ళ మాణిక్యరావు, జి.వెంకట్రావు, వడ్రాణం రవిబాబు, జె. కనకరాజు, జె. బుల్లి బాబు, డి.యలమంద , బిరుదు లక్ష్మణ్, బండారు వీరయ్య మరియు పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.





## ఏలేశ్వరంలో నిరీక్షణమ్మ పుట్టినరోజు వేడుకలు



ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత: పట్టణంలోని సాయినగర్ లో దేవుని పరిశుద్ధ మందిరాల వ్యవస్థాపకుడు దివంగత జాకోబ్ జాన్ సతీమణి నిరీక్షణమ్మ 85 పుట్టినరోజు వేడుకలను కుమారుడు పాస్టర్ ఎలైజా ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని పరిశుద్ధ మందిరాల సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు నిరీక్షణమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నిరీక్షణమ్మ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభువైన ఏసుక్రీస్తు కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుమారులు ఫాస్టర్ ఎలైజా,ఎలీషా,కుమార్తెలు మెర్సీ,గ్రేసీ,అమూల్య, అల్లుళ్లు,పాల్, భూషణం,మనవళ్లు మనవరాళ్లు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కై మాస శివరాత్రి పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక హెూమం.



అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి ఎమ్మెల్యే నివాసంలో మాస శివరాత్రి పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకొని పోలవరం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాలు, ఆరోగ్య ఐశ్వర్యాల కోసం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు దంపతులు గురువారం ప్రత్యేక హెూమం కార్యక్రమాన్ని అత్యంత భక్తి భావంతో నిర్వహించారు.

ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో శివపంచాక్షరి మంత్రోచ్చారణలు, రుద్రాభిషేకాలు, హెూమ పూజలు ఘనంగా నిర్వహించబడినాయి. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగాలని, ప్రజల సమస్యలు తొలగిపోవాలని, రైతులు, మహిళలు, యువత సుభిక్షంగా ఉండాలని శివపరమేశ్వరుని ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల సేవే తమ ప్రధాన ధ్యేయమని, ఆధ్యాత్మిక శక్తితో ప్రజా సేవ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దేవుడి కృపతో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.



## షూటింగ్ బాల్ లో జడ్పీహెచ్ఎస్ నాదెండ్ల విద్యార్థుల ప్రతిభ.

నాదెండ్ల అక్షర విజేత

డిసెంబర్ 16 తేదీన జిల్లా పరిషత్ హై స్కూల్ కావూరు నందు జరిగిన జిల్లా స్థాయి షూటింగ్ బాల్ సీనియర్స్ ఎంపికల నందు నాదెండ్ల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినా రు వీరు 20,21,22 తేదీలలో కర్నూలులో జరిగేటువంటి షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో పల్నాడు జిల్లా తరపున పాల్గొంటారు. వంశి,దిలీప్, గౌతమ్, విద్యార్థులను మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు హనీమీ రెడ్డి మరియు అమీర్ హుస్సేన్ లను పాఠశాలలో జరిగినటువంటి అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా మరియు పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు మరియు రాష్ట్రస్థాయి పోటీలలో కూడా బాగా ఆడి పాఠశాలకు మరియు పల్నాడు జిల్లాకి మంచి పేరు తేగలరని ఆశీర్వదించారు.

## 60 లక్షలతో ఎర్రంపేట డబ్ల్యూబీఎం రోడ్డుకు శంకుస్థాపన-ఎమ్మెల్యే చిర్రి

అక్షర విజేత కొయ్యలగూడెం:

కొయ్యలగూడెం మండలం ఎర్రంపేట గ్రామంలో సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం కానున్న డబ్ల్యూబీఎం రోడ్డుకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఎర్రంపేట గ్రామానికి ఎంతోకాలంగా అవసరమైన ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గ్రామ అభివృద్ధికి మరింత దోహదపడుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్,జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ,సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, మన్నిడి సాయిబాబా, కోనా కుమార్, ఎర్రంపేట జనసేన అధ్యక్షులు కామిశెట్టి సత్యనారాయణ, సోడాసాని రాజేష్, ఉప్పు శ్రీను, మాధవరపు శ్రీను, పైలా పోసియ, కొండ్రెడ్డి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## విదేశీ సువార్తలకు వెళ్లి తిరిగి స్వదేశానికి వచ్చిన పాస్టర్ ప్రవీణ్ కు ఘన స్వాగతం

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత : ఇటీవల విదేశాల్లో సువార్తకు వెళ్లిన తిరుమాలి గ్రామం చెందిన మిరాకిల్ మినిస్ట్రీస్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ పి.ప్రవీణ్ పాల్ కు కుటుంబ సభ్యులు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ 15 రోజులు పాటు కెన్యా,యుగండ,టార్జినియా,రువాండ దేశాల్లో పాస్టర్ల ఆహ్వానం మేరకు పర్యటించి సువార్త చెప్పే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అంతేకాకుండా క్రిస్మస్ దినాల్లో విదేశాల్లో ప్రభువైన ఏసుక్రీస్తు బోధనలు ప్రసంగాలు చేయడం చాలా తక్కువ మందికి అవకాశం వస్తుందని,ప్రభు దయ నాయందు ఉండి విదేశాల్లో సువార్త చెప్పడం వచ్చినందుకు చాలా ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మిరాకిల్ మినిస్ట్రీస్ ఫౌండర్ లలిత కుమారి,సంకీర్తన పాల్, సామ్యూల్ పాల్,మిరాకిల్ మినిస్ట్రీస్ సెక్రటరీ నానిబాబు,సురేష్,ప్రేమ్ కుమార్ లు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన సైబర్ క్రైమ్ సీఐ వెంకటరమణ, అరకు సీఐ ఎల్ హిమగిరి



అక్షర విజేత అరకులోయ..

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఆదేశాల మేరకు జిల్లా సైబర్ క్రైమ్ సీఐ వెంకటరమణ, అరకు సీఐ ఎల్ హిమగిరి, గురువారం అరకు వ్యాలీ ఎస్టి జోసెఫ్ జూనియర్ కాలేజ్ లో సైబర్ నేరాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా సిఐ లు మాట్లాడుతూసైబర్ నేరాలకు దూరంగా ఉండి సైబర్ నేరాల గురించి జరుగుతున్న మోసాల గురించి మీ తల్లిదండ్రులకు గ్రామస్తులకు తెలియజేయాలని సూచించారు, సైబర్ నెరగాళ్లు మీ ఐడి పాస్వర్డ్ను ఎలా హ్యాంగ్ చేస్తారో మీరు తెలుసుకోవాలి కమిషన్ ఆశ చూపిస్తారు కేసుల్లో ఇరికిస్తామంటారు

అలర్ట్ ఏ ఐ తో నయా మోసం వీటిని నమ్మి మోసపోవద్దు అప్రమత్తంగా ఉండండి

ఆన్లైన్ ట్రేడింగ్ గురించి నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు గురించి టెలిగ్రామ్ వాట్సాప్ లో టాస్క్ పేరుతో జరిగే ఇన్వెస్టమెంట్ మోసాలతో జాగ్రత్త ఇంస్టాగ్రామ్ లో ఫాల్ యూట్యూబ్లో లైకులు కొడితే డబ్బులు ఇస్తాం అంటూ సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి మోసాలు చేస్తున్నారు. అధిక మొత్తంతో డబ్బులు పెట్టక మోసగాళ్లు మిమ్మల్ని బ్లాక్ చేస్తారు అధిక లాభాలు అంటే ఆశపడి పెట్టుబడులు పెట్టి మోసపోకండి ఎవరైనా సైబర్ మోసలకు మోసపోయిన వెంటనే సైబర్ ఫిర్యాదుల కోసం 1930 కి, డయల్ చేయాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిస్టర్ బిందు, కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, సిబ్బంది శ్రీను వెంకట్రావు కృష్ణారావు మరియు లవకుశ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధికి రైతులు సహకరించాలి

### - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: నియోజకవర్గ అభివృద్ధి కోసం రైతులు సహకరించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం మండలం నవాబు పాలెం, ఆరుగొలను రైల్వే ఓవర్ బ్రిడ్జిల ఏర్పాటుకు సంబంధించి స్థల సేకరణ నిమిత్తం ఆయన గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో రైతులు కూడా భాగస్వామి కావాలని ఆరుగొలను ఆర్ఓబీల ఏర్పాటుకు 7 ఎకరాల స్థలం అవసరం అవుతుందని మారంపల్లి గ్రామానికి శాశ్వతంగా రహదారి ఏర్పాటుకు ఎకరం 70 సెంట్లు భూమి అవసరం అవుతుంది అన్నారు. భూమిని రైతులు ప్రభుత్వానికి అందిస్తే వారికి మార్కెట్ ధర ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. రైతులు ఆనందంగా ఉంటేనే మనం చేసే ఏ పనైనా విజయవంతం అవుతుందనే సిద్ధాంతాన్ని తాను విశ్వసిస్తామన్నారు. రైతులు మాట్లాడుతూ అభివృద్ధికి తాము తోడుగా ఉంటామని సంతోషంగా ప్రభుత్వానికి అవసరమైన భూమిని అందజేస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో తాసిల్దార్ ఎం సునీల్ కుమార్, డివిజనల్ డిప్యూటీ సర్వేయర్ రౌతు రామకృష్ణ, మండల సర్వే యర్ చక్రవర్తి వీఆర్వోలు, నవాబుపాలెం, కొత్తూరు, ఆరుగులను, మారంపల్లి రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

